# కవితా!

సమకాలీన కవితల కాలనాళిక





అగష్టు
2016

39

# కవితా! 39

సమకాలీన కవితల కాలనాళిక

ఆగస్టు 2016

నిర్వాహక సంపాదకుడు : శ్రీశ్రీ విశ్వేశ్వరరావు
సెల్ : 94906 34849

సంపాదకుడు : బండ్ల మాధవరావు
సెల్ : 88976 23332

బుక్ మేకింగ్ : ఎ. గిరిధర్
సెల్ : 97042 44344

టైటిల్ ఫోటోలు : తమ్మా శ్రీనివాసరెడ్డి
సెల్ : 98480 74688

మాట్లాడండి ! రాయండి !! కలవండి !!!

సాహితీమిత్రులు
Regd. No. 48/2012/IV విజయవాడ.

28-10-26/1, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2
ఫోన్ : 0866 2433359 సెల్ : 9392971359
kavita.viswam@gmail.com



కవులు, రచయితల అభిప్రాయాలు వారి వారి స్వంతం. అవన్నీ అనివార్యంగా పత్రిక అభిప్రాయాలు కానవసరం లేదు. - పబ్లిషర్స్


**ఇందులో కవులు, విమర్శకులు...**


| | |
|---|---|
| డా॥ శ్రీభాష్యం రాంబాబు | మిరాజ్ ఫాతిమా |
| శిఖా-ఆకాష్ | శిఖామణి |
| వర్మ కలిదిండి | బాల సుధాకర్ మౌళి |
| గంటేడ గౌరునాయుడు | ప్రసాదమూర్తి |
| హెచ్చార్కె | విహారి |
| జనజ్వాల | గుర్రాల రమణయ్య |
| నాదెళ్ళ అనూరాధ | షారోన్ బేగం |
| అరణ్యకృష్ణ | గాలి నాసరరెడ్డి |
| ఖాదర్ షరీఫ్ | ముకుంద రామారావు |
| డా. కలందర్ భాషా | బాబీ నీ |
| జి. లక్ష్మీనరసయ్య | మోకా రత్నరాజు |
| రెహానా | కార్తీక్ నాయక్ |
| మోహన్ రావిపాటి | |




నదికి నమస్కరిస్తాను
ఆది కాలం నుంచి జీవ ధాతువైన నది
వాగులు వాగులుగా
పాయలు పాయలుగా
హొయలు హొయలుగా
వయ్యారాలు పోతూ
జీవన ప్రవాహమైన నది
కొండల్లోంచి గుట్టల్లోంచి
అడవుల్లోంచి
మెతుకు మెతుకుగా విస్తరించిన నది
పోడు క్షేత్రాల మీదుగా
కోటగుమ్మాల సాక్షిగా
నాగరికతై విలసిల్లిన
నదికి నమస్కరిస్తాను
పోటెత్తిన జన సంద్రం మునిగిన
కాలుష్యకాసారాల్ని కాదు
నాగరికతలు వలసవెళ్ళిపోయాక
బయటపడిన ఇసుక పొరల మీద
చారెడు నీళ్ళు నిలిచిన నదీతీరాల్ని కాదు
జీవనమైసాగిన
అన్నమై ఆకలి తీర్చిన
నా నదికి నమస్కరిస్తాను
పుణ్యం కోసమో
పూర్వీకులకు తర్పణం కోసమో కాదు
జీవితమై సాక్షాత్కరించిన
నా నదికి నమస్కరిస్తాను.



## ఓ మోహనరాయా! ఆంగ్లభోజా!!

డా॥ శ్రీభాష్యం రాంబాబు

సంజకెంజాయిల్లో
ఓ 'కవి' సమ్మేళనం
ఆ 'రహస్తంత్రీ' పేటికల్లో
విరిసే ఆ 'సాంధ్యభాష'ని విను.
కావాలంటే 'కరచాలనం' చెయ్యి.
'బతికిన క్షణాల్లో'
చింతలన్నింటికీ చితిపేర్చాలనుకున్నవాడు
ఓ స్వప్నవిహారి – త్రిలోక సంచారి
జగమెరిగినవాడు – జంధ్యం లేనివాడు.
బహుపదప్రయోగాల యాగాలు చేసిన
మాజ్ఞ్యవల్కుడు.
ఆధునిక కవిత్వానికి నూతన వచనాన్ని
విందుభోజనమిచ్చిన ఆంధ్రభోజుడు
పదవిచ్ఛిత్తిలో – పద నిష్పత్తిలో
అధివాస్తవికతా సృష్టితో
ఆయన ఓ పరమేష్ఠి
'పునరపి' మరణంలోంచి జననంలోకి
అచలనం నుంచి చలనం లోకి
అచేతన నుంచి – సచేత లోకి
ఊపిరిలూదవా ఒక్కసారి
'మో' కలానికి ఓ మోహనరాగాన్నియ్యవా!
మరోసారి !! ■

*('మో' నాల్గవ వర్ధంతి సందర్భంగా నివాళితో...)*

## అంకురమై...

మిరాజ్ ఫాతిమా

వాళ్ళు ఉరి తీసింది రైతు తలని కాదు,
పచ్చటి పంట కలని.
ఆరుకాలాల పాటు
ఆటలాడే పంటకాలువ,
కుంటిదై కూర్చుండిపోయింది.
ఇసుక పోగొట్టుకొన్న ఏటిగట్టు,
కబ్జాబాబుల చుట్టమైంది.
అంగడి సరుకుగా మారిన మాగాణి,
పచ్చనోటు కోసం పడుపుగా మారింది.
విస్తరించే వింత సౌధాలను చూసి,
అడవులు సైతం ముడుచుకుపోతున్నాయి.
నెత్తురు పులుముకున్న సూర్యుడు,
దుర్భిక్ష అనంతపై కాలుదువ్వుతున్నాడు.
వలస ప్రజతో నిండుచూలాలైన నగరం,
పల్లె బిడ్డలకు సవతి తల్లయిపోయింది.
జనకాలుష్యానికి , ధనకాలుష్యం తోడై.,
కృషీవలుడంటే కూలివాడనుకుంటుంది.
మట్టి తల్లిని గొడ్డుమోతుని చేసి,
పిజ్జా,బర్గర్ల, టెస్ట్యూబ్ బిడ్డలతో కాలక్షేపం.
అప్పుల ఊబిలో ఆత్మహత్య చేసుకున్న రైతుకు ,
తీర్పులూ,ఓదార్పులూ,కంటితుడుపు
రాయితీలూ...,
కుళ్ళు రాజకీయపు కుడ్యాలు కూల్చెయ్యి,
సరిహద్దు యుద్ధాలను రద్దు చెయ్యి.
నల్లబజారులో నడిచే బియ్యాన్ని తెచ్చి,
బీదల కడుపు నింపెయ్యి. ■



## సహజాతం

శిఖా - ఆకాష్, 7674821524

నా కోసం
నువ్వో పువ్వై పూసే
రోజు కోసం -
నీ నవ్వు
నా పెదవుల్ని వెలిగించే
క్షణాల కోసం-
నాలో సంగీతమై కదిలే
నీ చూపుల రహస్యం కోసం...
నా దారి నిండా
నక్షత్ర పరిమళాలు పరుచుకునే
నీ పాద స్పర్శ కోసం -
నా ప్రతి క్షణంలో
మౌనమై పరామర్శించే
నీ మాట కోసం -
నిన్ననుసరిస్తాను
పరితపిస్తాను...అనువదిస్తాను...
నిన్నో సజీవ గ్రీకు శిల్ప
సుందరిని చేస్తాను
నీ సౌందర్య ఛాయలో
నీ వెన్నెల సంభాషణవుతాను
కాలాతీత కాంతి స్పర్శలోంచి
నీ ప్రేమామృత సీమలో
అపుడే కురిసి వెలసిన
వర్షంలోంచి పలకరించే
నేల గంధమై వీస్తాను -

*

తలుపులు తెరుచుకున్న సాయంత్రం
సీతాకోకలు వాలిన సౌందర్యం
వర్షానంతరం సంగీతమై మౌనంగా
లోలో... పూలతోటల
గానమేదో తన్మయంగా...
ఒక వసంతోత్సవమేదో
మన మధ్య...
నీ చూపులు మాటాడకపోతే
నాకు సూర్యోదయమవదు
నీలోని మౌనం
నను దర్శించకపోతే
నాలోని దుఃఖం శాంతించదు.
నిత్య నూతనత్వమేదో
నీలోనూ... నాలోనూ రహస్యంగా
ప్రవహిస్తూనే వుంటుంది.
ఈ గంధాలే జన్మజన్మల బంధాలని
ఈ ప్రకృతి ఒట్టేసి చెప్పింది. ■


**రచనలకు ఆహ్వానం**

కవితలు, దీర్ఘకవితలు,
కవిత్వ విమర్శ వ్యాసాలు,
కవిత్వ పుస్తక సమీక్షలకు ఆహ్వానం

28-10-16, మసీదువీధి, అరండల్‌పేట,
కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 2
kavita.viswam@gmail.com


## ఏక వర్ణం

బొడ్డపాటి చంద్రశేఖర్

నా దేశమనే ప్రిజమ్
మనం మానవతను వీడినట్లు
తన సహజతకు దూరమైంది.
ఇప్పుడంతా
ఏకవర్ణమే

# ప్రాణ హంస

శిఖామణి 9848202526

అడ్డాల నాటి మాటేమో గానీ
గెడ్డాలనాడు నువ్వు నా ఆరోప్రాణం అని ప్రకటిస్తే
మిత్ర బృందం అంతా గేలి చేసింది.
ఎక్కడైనా ఒంటరిగా నే ఎదురుపడితే
నీ ఆరోప్రాణం ఎక్కడని ఆరా తీసేది.
చేయి అందుకున్నది మొదలు
మొన్నటి అచేతన దశవరకూ
నా ప్రాణంలో ప్రాణంగా మెలిగావురా!
ఇప్పుడు నీ ప్రాణ హంస ఎగిరిపోయాక
నా పంచప్రాణాలూ
తెగిపడిన జటాయువు రెక్కల్లా
విలవిల్లాడుతున్నాయి.
నిద్రలో కనులు తెరవగానే
అంతవరకు కంటున్న అందమైన కలేదో
ఇట్టే మాయమై పోయినట్టు
నువ్వు మాయమైపోతే ఎలారా !
నిన్నటి దాకా
ఒకరి భుజాలమీద మరొకరం
చేతులేసుకుని తిరిగిన వాళ్ళం!
చేతుల్లో చేతులు కలిపి
చెట్టపట్టాలేసుకుని
చూసేవాళ్ళు ఈసుచెందేలా
పైలా పచ్చీసుగా గడిపినోళ్ళం !
వున్నట్టుండి ఈ రోజు నువ్వు
గోడమీద ఫొటోలా ఎదురుపడితే ఎలారా!
చెట్టునే పక్వానికొచ్చి పండిన ఈతగెల
చిరుగాలి తాకిడికే పండ్లను నేలరాల్చుకున్నట్టు
నీ అపురూప జ్ఞాపకాలు
వర్షానంతరపు చెట్టు కొమ్మలాంటి నన్ను
నిలువునా పట్టి వూపేస్తున్నాయి.
బతుకుతెరువు కోసం
నువ్వు ఖాకీ బట్టలేసుకున్నావు కాన
గెంజిపెట్టి ఇస్త్రీ చేసిన ఆ గరుకు దుస్తుల మడతల్లో
నవనీతం లాంటి కరుణ కలిగిన నీ మెత్తని
హృదయాన్ని
నా చేజేతులా తడిమి చూసానురా!
ఎప్పుడైనా ముందుగా ఫోనుచేసి
ఫలానారోజు నేను వొస్తున్నానని చెప్తే
సరే ! రా ! అని బందోబస్తు డ్యూటీ వేయించుకుని
వెళ్ళిపోతానని ఆటపట్టించే వాడివి !
అదాటున ఇప్పుడు జ్ఞాపకానికొస్తే
నువ్వు యింకా ఎక్కడో పక్క జిల్లాలో
బందోబస్తు డ్యూటీలోనే వున్నావనిపిస్తోందిరా!
భౌతికంగా ఒక మనిషి
మరొకమనిషిని తప్పించుకోవడం సులువే !
కానీ మన మధ్య లేని మనుషుల్ని
మానసికంగా తప్పించుకు తిరగడం ఎంత కష్టమో
నువ్వు లేనప్పుడే తెలిసొచ్చిందిరా!
ప్రతీ ఉదయమూ
నిద్ర మంచం మీదే జ్ఞాపకానికొచ్చే
నా ఆరో ప్రాణమా!
మెలకువ రాని ఏ శాశ్వత నిద్రలోకాలకు
తరలి వెళ్ళిపోయావురా తండ్రీ!
ఇంటిల్లపాదీ పడుకుని పడుకుని
చివికి చిరిగి పాడైపోయిన పరుపును
చివరికి అవతల పారేసినట్టు
చేజేతులా నిన్నూ పారేసుకున్నామా నాయనా!
పుట్టిన వూళ్లో
కుక్కగానైనా పుట్టినా బాగుండును.

జ్ఞాపకానికొచ్చినప్పుడల్లా స్మశానానికి వెళ్ళి
నీ సమాధి చుట్టూ మూచ్చుస్తూ ముమ్మార్లు తిరిగి
తలంపాలు దగ్గర కూచుని
ముందరి కాళ్ళను ముందుకు చాపి
వాటిమీద తల ఏటవాలుగా ఆన్చి
తనివితీరా పడుకుని వద్దును.
నేను కవిత్వపు జెండానై
రెపరెపలాడిన ప్రతీసారీ
నీ కళ్ళల్లో మెరిసిన కాంతి చెమ్మ
నన్ను పరవశుణ్ణి చేసింది.
కవిత్వమై ఎంతగా పలవరించానో
ఎన్ని పదబంధాలను కూడదీసుకున్నానో
ఈ రోజు నీ గురించి నాలుగు వాక్యాలు రాద్దామని
హృదయంలో కలం ముంచి
కాగితం మీద ఆనించబోతే
అక్షరం అశక్తయై కుప్పకూలి పోయిందిరా!
శరీరంలోని సమస్త శక్తినీ
నవ నాడుల్నీ కూడదీసుకుని
నే రాస్తున్న ఈ వాక్యాలు
బతికుండగానే నా గురించి
నేనే రాసుకున్న స్మృతి గీతంరా!
ఒక్క జీవితంలోనే
పది జన్మల స్నేహ మధువు తాపిన వాడా
నీ జ్ఞాపకాల వెలుతురులో
నిన్ను నాలోకి వొంపుకుంటాను.
నిన్ను నాలోకి నింపుకుంటాను.
నిన్ను నాలోనే నిలుపుకుంటాను.
మళ్ళీ జన్మంటూ వుంటే
ఈసారి
ఇద్దరం ఒకేతల్లి కడుపున పుడదాంరా ! ■

*(నా ఆరోప్రాణం జిల్లెళ్ళ భాస్కరరావు అకాల మృతికి....)*
*14 ఏప్రియల్ 2016*

## చిలకమ్మ పలుకు

వర్మ కలిదిండి

ఇడ్డెనలు తెస్తానంటే కూడా వచ్చింది
పార్సెలు అనగానే చొక్కా గుంజి
కవరిస్తారా అని అడింది
ప్లాస్టీకు పడేస్తే మొక్కలు మొలవ్వంట
స్కూలులో చెప్పారని పాఠం అప్పచెప్పింది
మీకు తెలియదు కాగితం
పది రోజుల్లో భూమికి కలిసిపోతుందని
నన్ను విద్యార్థిని చేసింది
కాగితం కవరులో ఇడ్లీ తెచ్చుకొన్నాం
విత్తు నాటితె మొక్క మొలిచింది
వృక్షమై తీరుతుంది.. ■

*(పిల్లలకి పకృతి పాఠాలు నేర్పుతున్న గురువులకి*
*ఈ పద్యం అంకితం)*

## ముగ్గురి కల

బాలసుధాకర్ మౌళి

సన్నని వెదురుబద్దలతో
గూళ్లను వొడుపుగా అల్లుతూ నల్లని చేతివేళ్లు
మట్టిపొయ్యి మీద
అన్నం కుతకుతా వుడుకుతుంది
తలుపుకు చేరగిలి
అక్షరాల్లోకి ప్రవహిస్తున్న రెండులేతకళ్లు
ముగ్గురి కల
ముచ్చటగా పురుడుపోసుకుంటుంది

*(నా విద్యార్థిని 'కుమారి' కోసం)*

# ఒక పండు తమలపాకు కోసం

గంటేడ గౌరునాయుడు

ఎప్పుడూ ఆమె నుదుటిమీదనే చూసేవాడిని
సూర్యోదయాల్ని. అనునిత్యం ఆమెనవ్వుల్లోనే
వినేవాడిని నాగావళి గలగలల్ని, ప్రతి
ఉదయపుఆకాశంలోని రంగులన్నీ ఆమె
ముంగిట్లోనే రంగవల్లులై పూచేవి ఆమె
చిన్నిపూరిగుడిసె ఒకానొక పురాణకాలపు
మున్యాశ్రమాన్ని తలపించేది విరబోసిన ఆమె
వెలుగుతీగలకురులనుండి దిగజారుతూ
ఒక్కో నీటిచుక్కా ఒక్కో ముత్యంగా మెరిసిపోతుంటే
తొలివేకువ ధవళకాంతులు
ఆమె దోసిట్లో ఆనందనందవర్ధనాలైపోయేవి.

దారికిరువైపులా అంతవరకూ
దిగాలుగానిలబడ్డచెట్లు ఆమె చేతులెత్తి
పలకరించగానే ఆకుల హరితపతాకాలను
ఎగరేసి చిగుళ్ళదీపాలతో స్వాగతం పలికేవి.
ఎప్పుడు నేర్పించిందో పక్షులకు.. ఆమెరాకతో
కొమ్మల్లో కిలకిలలు స్వరజతుల సంరంభం
మొదలయ్యేది.

*

ఏ పత్తితోట ఎన్ని జన్మలెత్తి
ఎంత తపస్సు చేసిందో..
పొందూరు చేనేతమగ్గం మీద
నూలుచీరగా అవతరించింది
తెల్లని సైకత శరీరానికి మరింత తెల్లని
అలల నీటికోక అల్లుకున్నట్టు
ఆమె వంటిని హత్తుకుని నిరలంకార సంధ్యా
సౌందర్యానికి నిజమైన భాష్యం చెబుతుంటే
ఎదురైన జిలుగుమెరుపుల కులుకుల
వలువలన్నీ ఆమెముందు వెలవెలబోయేవి.
చిరుగాలితరగలకు కంపించే తమలపాకుతీగలా
ఆమెనడిచొస్తుంటే ఆశీర్వదించే దేవతలా
గుడిగోపురం ఆమెముందుకొచ్చి నిలబడేది.

*

ఆమె ప్రవేశంతో ఆలయ ప్రాంగణం సంగీత
కచేరికి సిద్ధంచేసిన వేదికగా మారిపోయేది.

*

కలువలు ముడుచుకుని
గులాబిరేకులువిచ్చుకున్నాక
సమ్మోహనమధురగాన పరిమళాల
ప్రవాహతరంగాలు పరిసరాలను పరవశంలో
ముంచెత్తి.. కాలం కర్పూరహారతై..
పాట అలలు అలలుగా నెమ్మదినెమ్మదిగా
మౌనంలోకి నిష్క్రమించేది. ఆకాశంలో
విహరిస్తూ గాలిలో గిరికీలుకొట్టే ఒక
చిన్నిపిట్టపిల్ల పూలరెమ్మ మీద వాలినట్టు.

ముకుళితహస్తాలతో ఆమె పాలరాతి
శిల్పమైపోతే బండరాయిలా పడివున్న దేవుడు
పాటకు కరిగిపోతాడేమో ఆ పండుతమలపాకు
ఫాలభాగాన విభూతిరేఖై హత్తుకునేవాడు
ఆమె వెండితీగల కురులసిగలో
పారిజాతమై పరిమళించేవాడు.
అక్కడామె ఉన్నంతసేపూ
బాహ్యస్మృతిని కోల్పోయిన ప్రపంచం
ఆమె నిష్క్రమణతో హఠాత్తుగా ఓపూలతోట
అంతర్ధానమైనట్టు ఆనవాలు మిగలని
మామూలు దృశ్యమైపోయేది.
ఎక్కడెక్కడో హృదయాలను తాకట్టుపెట్టి వచ్చిన
మానవదేహాలతో గుడి ఆవరణ కిటకిటలాడి
పోయేది. నడుస్తున్న నగల ప్రదర్శన శాలలుగా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Kavitaa+39

* * *